# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## రేవంత్‌ది తెలివి తక్కువ తనం



లోకేశ్వరం, నవంబర్ 21 : కాంగ్రెసోళ్లు రైతులను తప్పుతోవ పట్టిస్తున్నరు. మూడు గంటలే కరెంటు చాలని అనడం కరెక్ట్ కాదు. 10 హెచ్‌పీ మోట రుతో మూడు గంటల్లో పొలానికి నీరు పారించవచ్చని చెప్పడం తెలివి తక్కువతనం. రేవంత్ రెడ్డికి వ్యవసాయం చేస్తే తెలుస్తది. 10 హెచ్‌పీ మోటరు వ్యవసాయానికి వాడుతరో లేదో తెలియని పరిస్థితి ఆయనది. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం చాలా గోస పడ్డం. అర్ధరాత్రి ఎప్పుడు పడితే అప్పుడు పొలానికి వెళ్లేవాళ్లం. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటుతో మా కష్టాలు తీరాయి. **- మర్రిపెద్దోల్ల భోజన్న, రాయపూర్ కాండ్లి, లోకేశ్వరం మండలం.**

## కాంగ్రెస్‌వి.. మతిలేని మాటలు



ముధోల్, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీ రైతులను ముంచే మాటలు మాట్లాడుతున్నది. ధరణితోనే ప్రయోజనం. ఇప్పుడున్న ధరణి పద్ధతే మంచిగున్నది. మా భూములు ఆగమవుతలేవు. ఎక్కడైనా ఫోన్‌లో కూడా చూసుకోవచ్చు. మాకు ఇబ్బందులు లేవు. కాంగ్రెస్ చెప్పినట్టు మా భూమి, వీఆర్‌వోల వ్యవస్థ, కౌలుదారు వ్యవస్థ తీసుకొస్తే ఇబ్బందులు పడతాం. ఆఫీసుల చుట్టూ తిరిగి దళారుల వ్యవస్థ పెరుగుతది. రైతుకు మళ్లీ కష్టాలు మొదలవుతాయి. కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి బాగుంది. మాలాంటి గరీబోళ్లకు తిప్పలు లేవు. **- రాంరెడ్డి, బ్రహ్మణ్‌గావ్, ముధోల్.**

## ఎవుసం తెల్వనోడు ఎన్నో మాట్లాడుతడు..



కడెం, నవంబర్ 21 : ఏనాడు ఎవుసం చేయనోడు ఎన్నో అబద్ధాలు మాట్లాడతాడు. రేవంత్‌కు ఎవుసం గురించి ఎం తెలుసు. ఎవుసం తెలియనోడు ఎన్నో మాట్లాడుతాడు. 10 హెచ్‌పీ మోటర్ల ద్వారా రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతదని మాట్లాడుతున్నాడు. అసలు రైతులు 10 హెచ్‌పీ మోటర్లను వాడరనే విషయం ఆయనకు గానీ, ఆ పార్టీ నాయకులకు తెల్వకపోవడం విచారకరం. మరోసారి రైతు ద్రోహిగా మిలిగిపోయాడు రేవంత్‌రెడ్డి. కరెంట్ గురించి కాంగ్రెసోళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు. సీఎం కేసీఆర్ 24 గంటలు నిరంతరాయంగా ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్లకు కండ్లు మండుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ అదే బీఆర్‌ఎస్ పాలనలో కరెంట్ అసలు పోవడం లేదు. కాంగ్రెస్ పాలన, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు చాలా తేడా ఉంది. కరెంట్ 24 గంటలు ఇచ్చి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే బీఆర్‌ఎస్ లక్ష్యం. కరెంట్ విషయంలో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలే. వారి 60 ఏండ్ల పాలన చూసి విసిగిపోయే రైతులమంతా బీఆర్‌ఎస్ వైపు ఉన్నాం. **- చిటేటి ముత్తన్న, రైతు, కడెం**

## మూడు గంటల కరెంట్‌తో ముప్పే..



మామడ, నవంబర్ 21 : కాంగ్రెసోళ్లు మూడు గంటలే కరెంటు ఇస్తమంటున్నరు. దీంతో ఎకరం పొలం పారదు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తున్నడు. రైతులు రాత్రిపూట పొలాలకు వెళ్లడం లేదు. పగటీలి పంటకు నీళ్లు పెట్టికుని రాత్రి హాయిగా పడుకుంటున్నరు. మూడు గంటలతో ఉపయోగం లేదు. రైతులకు కష్టం తప్పదు. రైతులను ఇబ్బంది పెట్టడమే తప్ప లాభం లేదు. ఒకప్పుడు రాత్రిళ్లు పోయి కరెంటు ఎప్పుడొస్తదా అని చూసుకుంటూ పాము, తేలు కాటుకు గురై చనిపోయినోళ్లున్నారు. ఇప్పుడు కేసీఆర్ పుణ్యమాని రాత్రుళ్లు పొలాలకు పోవుడే బంద్ అయింది. గతంలో లో వోల్టేజీతో రైతులు ఇబ్బంది పడ్డరు. మోటర్లు కాలిపోయి నష్ట పోయింద్రు. **- కంబాల భూమన్న, రైతు, కప్పన్‌పెల్లి, మామడ మండలం.**

## ట్రాన్స్‌ఫార్మర్స్ పేలిపోతయ్..



మామడ, నవంబర్ 21: నాకు ఏడెకరాల భూమి ఉంది. 24 గంటల కరెంట్ ఉండడంతో ఎప్పుడైనా వెళ్లి పొలానికి నీరు పెట్టుకుంటున్నం. గతంలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉండదో తెలియని దుస్థితి. కరెంట్ కోసం రాత్రిళ్లు పడిగాపులు కాసి పంటలు తడుపుకునేవాళ్లం. సీఎం కేసీఆర్ అందిస్తున్న 24 గంటల కరెంటుతో ఇబ్బందులు తొలిగాయి. గడిచిన పదేండ్ల నుంచి ఎలాంటి బాధలు లేకుండా సాఫీగా సేద్యం చేసుకుంటున్నం. 10 హెచ్‌పీ మోటర్లు వాడాల్సిన అవసరం లేదు. అందరూ రైతులు 10 హెచ్‌పీ మోటర్ వినియోగిస్తే విద్యుత్ సమస్యలు ఏర్పడతాయి. అధిక లోడ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయే అవకాశం లేకపోలేదు. కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంట్‌తోనే సాగు ముందుకు సాగుతది. రెండు, మూడు గంటల విద్యుత్ ఇస్తే రైతుకు గోసనే మిగులుతది.

**- భీమ భూమన్న, రైతు, న్యూలింగంపెల్లి, మామడ మండలం.**

## కాంగ్రెస్‌కు మద్దతియ్యం..



కుభీర్, నవంబర్ 21 : తెలంగాణ సర్కారు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడంతోనే రైతులు రాజుగా మారారు. అది కేసీఆర్ పుణ్యమే. చాలా మంది రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యారు. ఇవేమీ తెలుసుకోకుండా రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటే వ్యవసాయానికి సరిపోతుందనడం హాస్యాస్పదం. మూడు గంటల కరెంటుతోని రైతుల కొంప కొల్లేరు చేసేలా కాంగ్రెస్ పార్టీ విధానాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెసోళ్లకు రైతులు ఎవరు మద్దతుగా నిలబడే అవకాశం లేదు. అధికారం అప్పగిస్తే అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టేలా ఉన్నారు. **- పోగుల పోతన్న, రైతు, కుభీర్.**

## మూడు గంటలంటే ముళ్ల కర్రతో బాదాలే..



తానూర్, నవంబర్ 21 : మూడు గంటల కరెంట్ ఇస్తే 30 బోర్లు ఒకేసారి నడిస్తే తీగలు యాడ తెగి పడ్తయో, ట్రాన్స్‌ఫార్మర్ యాడ కాలిపోత దో తెలియదు. కరెంట్ వచ్చే యాళ్లకు నిద్రమత్తులో ఉండి స్టార్టర్‌లో చేయి పెడితే సత్తమో, బతుకుతమో తెలియదు. మూడు గంటలన్న మనిషికి రైతెట్ల బతుకుతడో తెల్వా. అటువంటోళ్లను ముళ్ల కర్రతో బాదాలే. రైతు బాగుండాలంటే బీఆర్‌ఎస్ పార్టీ రావాలి. కేసీఆర్ సారు 24 గంటల కరెంట్ ఇస్తుండు. పెట్టుబడికి పైసలిస్తుండు. పండించిన పంటలకు మద్దతు ధర ఇచ్చి కొంటుండు. ఇంకేం కావాలి. **- పీరాజీ, రైతు, హిప్నెల్లి.**

## మునుపటి రోజులు మళ్లొస్తయ్..



ఖానాపూర్ రూరల్, నవంబర్ 21 : నేను అంగోతు లింబాద్రి ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రా మంలో ఉంటా. నాకు గ్రామ శివారులోని సదర్మాట్ ప్రాంతంలో 4 ఎకరాల వ్యవసాయం పొలం ఉంది. పూర్తిగా గోదావరి నీటి ద్వారా పంటలను సాగు చేస్తాను. ప్రతి ఏటా పసుపు, వరి, పత్తి పంటలను రెండు సార్లు పండిస్తాను. పూర్తిగా కరెంట్ మోటరు పారకం మీదే ఆధారపడి ఉంటది. ఎప్పుడు పోయిన మోటర్ చాలు చేస్తే చాలు కరెంట్ ఉంటది. కరెంట్ లేక పోతే రైతులకు గోస అయితది. తెలంగా ణ ఏర్పాటైన తర్వాతే రైతుల జీవితాలు బాగు పడ్డాయి. కాంగ్రెసోళ్లు 60 ఏండ్లు పాలించినా వారితో కరెంట్ సాధ్యం కాలేదు. కాంగ్రెస్ నాయకులు మాటలు రైతు లు నమ్మరు. వారు రైతుల బతుకులను ఆగం చేస్తరు. మూడు గంటల కరెంట్ వద్దు, కాంగ్రెస్‌కు ఓటు వేయద్దు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మళ్ల రాత్రికి పొలం వద్ద నిద్రపోవాల్సి వస్తుంది. మునుపటి రోజులు వస్తయ్.. రైతులు ఆలోచించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలి. **- మేడంపల్లి రైతు అంగోతు లింబాద్రి**

# 10 హెచ్‌పీ.. తడికి మోపెడు..



- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు లోడ్ పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతోనే బతుకులు బాగుపడ్డాయంటున్న రైతులు

### పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర

నిర్మల్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తుండడంతో రైతులు రెండు పంటలు వేస్తున్నారు. అవసరాన్ని బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తున్నారు. యాసంగి, వానకాలంలో పంటలు వేస్తూ ఆనందంగా జీవిస్తున్నారు. బీఆర్‌ఎస్ పాలనలో పరిస్థితి ఇలా ఉంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మరోవైపు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములన్నీ బీళ్లుగా మారడం ఖాయమని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం రైతులు తమ బోరు బావులకు వినియోగిస్తున్న 5 హెచ్‌పీ మోటర్లకు బదులుగా 10 హెచ్‌పీ మోటర్లను వాడితే రైతులు, ప్రభుత్వంపై రెట్టింపు భారం పడనున్నది. రైతులు 5 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటేనే అనేక ఇబ్బందులు పడతారు. అలాంటిది ఏకంగా 10 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటే రూ.80 వేల నుంచి రూ. ఒక లక్ష వరకు అధనపు భారం పడనుంది. ఈ క్రమంలో కరెంటు లోడ్‌ను నియంత్రించేందుకు ఎక్కడికక్కడ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని కూడా పెంచాల్సి ఉంటుంది. ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యంతో 10 హెచ్‌పీ మోటర్లను నడిపిస్తే అవి కాలిపోయే పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు మళ్లీ పాత రోజుల మాదిరిగా కాలిపోయిన మోటర్లను బాగు చేయించేందుకు సమీప పట్టణాల్లోని మోటర్ వైండింగ్ దుకాణాలకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంటలకు నీరందక, మోటర్లను బాగు చేయించలేక బతుకులు ఆగమయ్యే పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అడుగంటనున్న భూగర్భ జలాలు**

నిర్మల్ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇక్కడి రైతులు బోరుబావుల కింద రెండు సీజన్లతో వరి పంట వేస్తుంటారు. నీటి నిల్వలను బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తే బోర్లలోని నీటి నిల్వలు తగ్గిపోయి, భూగర్భ జలాలు అడుగంటి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్లకు 5 హెచ్‌పీ మోటర్లే సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమిస్తే కరెంటు కష్టాలతోపాటు రైతు ఆత్మహత్యలు తప్పవని జిల్లా రైతాంగం పేర్కొంటున్నది. వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేకుండా 3 గంటల కరెంటు చాలు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఇప్పుడు రెండు పంటలకు సరఫరా అవుతున్న నీరు.. రేపు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఒక్క పంటకు కూడా సరిపోదని పేర్కొంటున్నారు. బోర్లలోని నీటిని రెండు రోజుల్లో తోడేస్తే ఆరు నెలల దాకా పంటలను ఎలా కాపాడుకునేదని ప్రశ్నిస్తున్నారు. రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి రైతుల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరాయంగా ఉచిత కరెంట్ ఇచ్చి బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని రైతులు స్పష్టం చేస్తున్నారు.

## మళ్లీ గల్ఫ్ పోవాల్సి వస్తది..



నర్సాపూర్(జి), నవంబర్ 21 : మాకు పన్నెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. తెలంగాణ రాక ముందు నీళ్లు లేక సగం భూమి పడావుగా ఉండేది. దిగుబడి కూడా అంతంత మాత్రంగానే వచ్చేది. ఒక్క పంట పండించడమే కష్టంగా ఉండేది. తెలంగాణ ఆవిర్భవించడం, కేసీఆర్ సీఎం కావడం, సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో సాగు రూపురేఖలే మారిపోయాయి. హరితహారంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో ప్రస్తుతం రెండు పంటలు పండిస్తున్నా. రైతును రాజుగా చేసింది కరెంటే. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు సరిపోతదని చెప్పడం సరికాదు. 3 గంటలు కరెంటు ఇస్తే మూడెకకరాలు కూడా పంటలు పండవు. రాత్రిళ్లు కరంటు మోటర్లు పెట్టడానికి చేల వద్ద పడుకోవాల్సి వస్తది. రక్షణ ఉండదు. పాము కాటుకు, కరంటు షాక్‌కు బలి అయ్యే దుస్థితి ఏర్పడుతది. సాగు వదిలి బతుకుదెరువు కోసం వలస పోవాల్సి వస్తది. భార్యా పిల్లల్ని వదిలి గల్ఫ్ దేశాలకు పోవాల్సి వస్తది. ఈ పరిస్థితులు మాకొద్దు. 24 గంటల కరెంటే ముద్దు. రైతులను అన్ని రకాల ఆదుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వమే మాకు కావాలి.

**- అయిటి మహేశ్, రైతు, నర్సాపూర్(జి)**

## 50 ఏండ్లు అవకాశం ఇచ్చాం.. ఏం చేశారని మళ్లొస్తున్నరు.



దిలావర్‌పూర్, నవంబర్ 21 : మా రాష్ట్రం మాకు వచ్చిన తరువాత కేసీఆర్ దయతో మా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. గిప్పుడు ఎన్నికలు రావడంతో 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఏం చెయ్యలేదు. కొత్తగా సాగుకు మూడు గంటల కరెంటిచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెడుతామంటున్నరు. కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎప్పుడు కన్నెర్రనే.. రైతు బాగుపడడం ఆ పార్టీకి నచ్చదు. ఎప్పుడు రైతులు కరెంట్, ఎరువులు, విత్తనాల కోసం రోడ్లెక్కి ధర్నాలు చేస్తే ఇందిరమ్మ పార్టీకి ఆనందం. 10 హెచ్‌పీల మోటర్లు పెడితే కరెంట్‌తోపాటు ఉన్న భూగర్భజలాలు ఎండిపోయి మా బతుకులు ఆగం అవుతాయి. మా ఊరుకు గత ఆరేండ్ల క్రితమే ప్యాకేజీ 27 కాలువను తవ్వింద్రు. దానిలో మేము మోటర్లను ఏర్పాటు చేసుకొని పంటలను బాగా పండించుకోని ఆర్థికంగా బాగుపడుతున్నాం. మూడు గంటల కరెంటిస్తే మక్క కర్రలు ఎండిపోతాయి. మేం కాంగ్రెస్ పార్టీకి ఓటేయం. **- గంగారెడ్డి, రైతు, గుండంపల్లి.**

## డబ్బులున్నోళ్లదే నడుస్తది..



కడెం, నవంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వం భూముల విషయంతో అద్భుతమైన నిర్ణయం తీసుకొని విజయవంతంగా నడుపుతున్నది. ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి రైతు ల భూములకు పట్టాలు చేసింది. ఆన్‌లైన్‌లో రైతుల భూముల వివరాలు పొందుపర్చింది. దీని ద్వారానే నేడు రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమవుతున్నాయి. దీనిని కాంగ్రెస్ నాయకులు కావాలనే రాజకీయంగా వాడుకునేందుకు ధరణి మీద నిందలు వేస్తున్న రు. ధరణి వచ్చాకే దళారీ వ్యవస్థ తగ్గింది. లేకపోతే గతంలో మా భూములు ఎక్కడున్నాయో కూడా పట్వారీలకు తప్ప, మాకు తెలిసేది కాదు. ధరణితో మా భూములు ఎక్కడున్నా చూసుకునే వెసులుబాటు కలిగింది. కాంగ్రెస్ హయాంలో పట్వారీలదే రాజ్యం. డబ్బులు ఉన్నోళ్లకు కొమ్ము కాస్తూ మా లాంటి చిన్న, సన్న కారు రైతులను ఇబ్బందులు పెట్టేవారు.

**- జాడి చిన్నయ్య, రైతు, నచ్చన్ ఎల్లాపూర్, కడెం మండలం**

## కాంగ్రెస్ అవసరమా..



లోకేశ్వరం, నవంబర్ 21 : కాంగ్రెసోళ్లు ధరణిని తీసేసి భూమాత పోర్టల్‌ను తీసుకొస్తామంటున్నరు. ధరణి వల్ల ఒకే దగ్గర రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అవుతున్నది. రైతులకు తిరుగుడు తిప్పలు తప్పింది. ఎత్తేస్తే అన్నదాతలు రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ, వీఆర్‌వోలు, పట్వారీల వెంట తిరగాలి. అయినా కూడా పని అవుతుందనే నమ్మకం లేదు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతుల బాధలు తప్పాయి. కాంగ్రెసొస్తే మళ్లీ తిప్పలు మొదలవుతాయ్. దళారులు, పటేల్, పట్వారీల వెండి తిరిగి లంచాలు ఇవ్వాల్సిందే. ఇప్పుడు పటేల్, పట్వారీ వ్యవస్థ ఎందుకు, వారితో ఏం పని, ఇంత మంచి పాలన ఉండగా కాంగ్రెస్ పార్టీ అవసరమా.

**- గంగాధర్ పటేల్, రాయపూర్ కాండ్లి, లోకేశ్వరం మండలం.**

## ధరణి జోలికొస్తే ఊరుకోం..



తానూర్, నవంబర్ 21 : ధరణి పోర్టల్‌లో లోపాలు ఉన్నాయని అధికారంలోకి వస్తే రద్దు చేసి మళ్లీ పట్వారీ వ్యవస్థ తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నడు. కాంగ్రెస్ పాలనలో పహాణి కావాలంటే పట్వారీ దగ్గరికి వెళ్తే చేయి తడపందే వివరాలు ఇచ్చేవారు కాదు. ఒక రైతుగా సమస్యలను తెలుసుకున్న కేసీఆర్ మేధావులతో చర్చించి ధరణి వ్యవస్థను తీసుకొచ్చారు. రైతులకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ఎవరూ వదులుకోరు. ధరణి జోలికొస్తే కాంగ్రెస్ నాయకులను తరిమికొడుతాం. ధరణితో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తొందరగా అవుతున్నది.

**- పంగి గంగారెడ్డి, రైతు, తానూర్ మండలం.**

## కౌలు చట్టంతో పట్టాదారులకు ఇబ్బందే..



కుభీర్, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా కౌలు చట్టంతో పట్టాదారు రైతులకు చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి అద్భుతంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతుల కోసం చట్టం తీసుకొస్తామని చెప్పడం పట్టాదారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. కౌలు రైతుల ఒప్పంద చట్టంతో భూ సమస్యలు తలెత్తడమే కాకుండా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది. కౌలు చట్టాన్ని రైతులెవరూ హర్షించడం లేదు.

**- కిరణ్‌రెడ్డి, రైతు, మాలేగావ్, కుభీర్(మం).**

## రైతుల బతుకుల్లో మట్టి కొట్టాలని చూస్తున్నరు..



కడెం, నవంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. అక్టోబర్ 2020లో ప్రారంభమైన ఈ పోర్టల్ ద్వారా రైతుల భూములకు భద్రత పెరిగింది. పట్వారీల హయాంలో ఒకటే సర్వే నంబర్‌లో అనేక మంది రైతులకు పట్టాలు చేసి, దానిని పది మందికి అమ్మినా ఆ రికార్డులు అలాగే ఉండేవి. దాని వల్ల చాలా మంది రైతుల మధ్య గొడవలు జరిగేవి. భూమి సరిహద్దు గొడవలు అన్ని కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. 60 ఏండ్ల కాంగ్రెస్ చరిత్రలో రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవు. సీఎం కేసీఆర్ పెట్టుబడి సాయం అందిస్తుండడంతో భూమిని కౌలుకు కాకుండా మేమే సాగు చేసుకుంటున్నాం. మాకు దాదాపు 30 ఎకరాల భూమి ఉంది. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు ద్వారా పెట్టుబడి ఇబ్బందులు తీరినయ్. ధరణి పోర్టల్ తీసేసి, మళ్లీ పట్వారీల వ్యవస్థను తీసుకొస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. రైతులకు రంది లేకుండా బతకడం అంటే కాంగ్రెస్‌కు నచ్చడం లేదు. అందుకే రైతుల మీద మళ్లీ కుట్రలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను మోసం చేసే కాంగ్రెస్‌ను ఓడించాలి. **- కల్లెం తిరుపతిరెడ్డి, రైతు, కొండుకూర్, కడెం.**

# ధరణిపోతే అరిగోసే..

**'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన**

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు బీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు

నిర్మల్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ): స్వయంగా రైతు బిడ్డ అయిన సీఎం కేసీఆర్.. ముందు చూపుతో భూములకు రక్షణ కల్పించేందుకు ధరణిని తీసుకొచ్చారు. ఈ పోర్టల్ వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అదే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలుకొని.. కింది స్థాయిలోని వీఆర్వోల వరకు డబ్బులు ఇవ్వందే పని జరిగేది కాదు. పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఇలా ఏదైనా సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రే పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో.. పహాణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్పులు, చేర్పులు చేసేటోళ్లు. పెన్ను పట్టి రాసిందే భూమి.. గీసెందే హద్దు.. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరేటోళ్ల పేరుకు మారిందన్న ముచ్చటే తెలిసేది కాదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందామని చూసే సరికి వాళ్ల పేరు మీద భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవుసం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్వోల చుట్టూ తిరుగుడే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్ స్టేషన్ పంచాయతీలు ఇవేవి తెగకపోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. ఈ పంచాయితీలన్నీ పహాణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా పహాణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరొకరి (కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోగా రైతు పహాణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కాంగ్రెస్ గిదే పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతుంది. అనుభవదారు(కౌలు)దారు కాలమ్ తీసుకువచ్చి రైతులను మళ్లోసారి మోసం చేయాలని చూస్తున్నది. భూమిని అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితేగానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నది. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకువచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కు దారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నది. పదేళ్ల కిందట తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. గదే మళ్లీ తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేసినా.. నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు.

## ఆఫీసుల చుట్టూ ఏండ్లకేండ్లు తిరగాలి..



ఖానాపూర్ రూరల్, నవంబర్ 21 : నా పేరు ఆకుల భీమేశ్ ఖానాపూర్‌లోని సాయినగర్ కాలనీలో ఉంటా. మాకు రెండు ఎకరాల భూమి ఉండే. అది మానాన్న పేరు మీద ఉండే . నేను ఒక్కడినే కొడుకును. నాన్న చనిపోయి చాలా రోజులైంది. ధరణి వచ్చాకే తహసీల్ ఆఫీస్‌కు పోయాను. నిమిషాల్లో నాపేరు మీద భూమి రిజిస్ట్రేషన్ చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణితో రైతులకు పట్టిన దరిద్రం పోయింది. ధరణి వల్లే మా భూములకు విలువలు పెరిగినయ్. గతంలో తండ్రి మీద ఉన్న భూమిని కొడుకు మీదకు తెచ్చుకోవాలంటే పైసాలిచ్చి ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటిమి. కానీ ఈ రోజు భూమి రిజిస్ట్రేషన్ పది నిమిషాల్లో పూర్తి అవుతున్నది. పదిహేను రోజుల్లో పట్టా పాస్ బుక్ చేతికి వస్తున్నది. ఇంత మంచి స్కీంను కాంగ్రెస్ వాళ్లు రద్దు చేస్తామంటున్నారు. వాళ్లను ప్రజలు నమ్మరు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతాం. **-ఆకుల భీమేశ్ , రైతు, ఖానాపూర్**

## ధరణిని మార్చొద్దు..



ముధోల్, నవంబర్ 21 : అధికారదాహంతో కాంగ్రెసోళ్లు ఎట్ల బడితే అట్ల మాట్లాడుతున్నరు. ధరణి తీసేసి భూమాత పోర్టల్ పెడతామనడం దళారులకు పెంచిపోషించడమే. ధరణి వచ్చాక భూములకు భద్రత పెరిగింది. లేకపోతే డబ్బులు తీసుకొని మాకు తెలియకుండానే బదలాయింపు జరిగేవి. మళ్లీ పట్వారీ వ్యవస్థ వస్తే ఇబ్బందులు తప్పవు. ధరణితో పూర్తిగా భూములపై మాకు హక్కులుంటాయి. ఎవరు చెప్పినా ధరణి మార్చొద్దు.

**- పోతన్న, రైతు, ముధోల్.**